

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

40 వసంతాల తెలుగుదేశం


**Voice of the leader**

జర్నలిస్ట్ కాటా సుబ్బారావు గారి మృతి విచారకరం. ఆయన ఉత్తమ జర్నలిజంకు స్ఫూర్తిగా నిలిచారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి.






FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# సేవ నేరమాయెనా!

## పేదరిక నిర్మూలనలో ప్రవాసుల పాత్ర

> ప్రవాస భారతీయులు మన బ్రాండ్ అంబాసిడర్‌లు. మన దేశ శక్తి సామర్థ్యాలకు వారు ప్రతీకలు. అని ప్రపంచ ప్రవాసీ దివస్‌లో సాక్షాత్తు ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు వారి ప్రాముఖ్యాన్ని తెలియజేస్తున్నాయి. పేదరిక నిర్మూలనలో వారి సహకారం ఎంతైనా అవసరం.

దేశానికి, ప్రధానంగా తెలుగు రాష్ట్రాలకు ప్రవాసులు చేస్తున్న సేవలు నిరుపమానమైనవి. రెండు, మూడు దశాబ్దాల క్రితం అందివచ్చిన విద్యావకాశాలు సద్వినియోగం చేసుకుని ఎంతోమంది తెలుగువారు వివిధ దేశాలకు తరలివెళ్లారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు దాదాపు 5 కోట్ల మంది వివిధ దేశాలలో వున్నట్టు అంచనా. ప్రవాసాంధ్రులు, ఇక్కడి వారితో పోల్చుకుంటే దిగువ మధ్య తరగతి జీవనం గడుపుతూ అంచెలంచెలుగా ఎదిగారు. అక్కడ కుటుంబమంతా కష్టించి పనిచేసేవారు. భార్య ఉద్యోగం చేస్తుంటే భర్త వ్యాపారం చేయటం ప్రారంభించారు. కొద్ది సంవత్సరాలకు ఇరువురూ వ్యాపారం ప్రారంభించారు. వారు అప్పటివరకు అలవర్చుకున్న జ్ఞానసంపద, నిజాయితీ, నిబద్ధతతో ఉన్నత స్థానానికి చేరుకున్నారు. ఆయా దేశాలలో వారికంటే మిన్నగా ఆర్థికప్రగతి సాధించారు. దీంతో వారికి తమకు జన్మనిచ్చిన భూమికి, తాముపెరిగిన సమాజానికి ఏదైనా చేయాలనే తలంపు కలిగింది. దీంతో ఎంతోమంది మాతృభూమికి సేవ చేసేందుకు కార్యోన్ముఖులు అయ్యారు. వారిలో గుంటూరుకు చెందిన ఉయ్యూరు శ్రీనివాసరావు ఒకరు. ఉయ్యూరు ఫౌండేషన్ ద్వారా ఏడాది కాలంగా గుంటూరు, హిందూపురంలలో మూడు అన్న క్యాంటీన్‌లు నిర్వహిస్తున్నారు. 2023లో తాను పుట్టిపెరిగిన గుంటూరులో పేదలకు ఏదైనా చేసి, వారి లోగిళ్లలో ఆనందం పంచాలనే సత్సంకల్పంతో 30వేల మందికి కానుకలు అందిందాలని నిర్ణయించుకొని, అన్ని అనుమతులు తీసుకొని కార్యక్రమం చేపట్టారు. దురదృష్టవశాత్తూ అపశృతి చోటుచేసుకుంది. ఫలితంగా ఉయ్యూరుపై కేసు నమోదయింది. ప్రభుత్వం సైతం నష్టపరిహారం ప్రకటించింది. ఆ సంఘటన ప్రమాదవశాత్తు జరిగిందేనని అవగతమవుతోంది. ఉయ్యూరు లాంటి ఔత్సాహికులను ఏ ప్రభుత్వం అయినా ప్రోత్సహిస్తే మరింతమంది ప్రవాసులు ముందుకు వస్తారు. ప్రభుత్వ సంక్షేమానికి ప్రవాసుల సేవ, సహకారం తోడయితే పేదరిక నిర్మూలనలో మరో ముందడుగు వేసే అవకాశముంటుంది.

LISTEN WATCH

**అభిప్రాయం**

2022లో రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని భావిస్తున్నారా?



| 92% | 4% | 4% |
|---|---|---|
| లేదు | అవును | చెప్పలేం |

రేపటి ప్రశ్న : తటస్థులు ఎక్కువమంది టిడిపి వైపు ఆకర్షితులు అవుతున్నారా?

**చైతన్య దీపిక**



ఇంకొన్నాళ్ళు వెయిట్ చేయొచ్చుగా పెన్షన్ వచ్చేట్లు చేస్తా!

## పెద్దనోట్ల రద్దు సబబే: సుప్రీంకోర్టు

పెద్ద నోట్ల రద్దు నిర్ణయం చట్టబద్ధమేనని సుప్రీంకోర్టు సోమవారం ప్రకటించింది. వెయ్యి, రూ.500 కరెన్సీ నోట్లను రద్దు చేస్తూ 2016లో కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. ఆర్‌బిఐ చట్టంలోని సెక్షన్ 26(2) కింద ఉన్న అధికారాన్ని నోట్లను రద్దు చేయడానికి ఉపయోగించవచ్చని, ఏదైనా నిర్దిష్ట సిరీస్‌ని కాదని తీర్పు చెప్పింది. నోట్లను రద్దు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ సోమవారం 4:1 మెజారిటీ తీర్పులో సుప్రీంకోర్టు నిర్ణయ ప్రక్రియ లోపభూయిష్టంగా లేదని పేర్కొంది. జస్టిస్ ఎస్ఏ నజీర్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ అంశంపై తీర్పును వెలువరించింది. నోట్ల రద్దును సవాలు చేస్తూ 58 పిటిషన్లను సుప్రీంకోర్టు విచారించింది.

కొత్త సొబగులతో చైతన్యరథం

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

రాష్ట్రీయం పేజీ 7



అపశృతి జరగడం బాధాకరం: ధూళిపాళ్ల

ప్రజావాణి పేజీ 9



సిఎం స్కెచ్ ప్రకారమే తొక్కిసలాట: వర్ల రామయ్య

చైతన్యరథం పేజీ 14



మూగబోయిన ప్రజాస్వామిక గొంతుక

ప్రత్యేకం పేజీ 15



గుంటూరు ఘటనను రాజకీయం చేస్తారా: కూన

చైతన్యరథం



వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడాలి. పాదయాత్ర సమయంలో జగన్ ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించి అధికారంలోకి తీసుకురావాలి.

- కిమిడి నాగార్జున, చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి

https://www.telugudesam.org/

# అరాచక పాలనతో విసిగిపోయిన జనం

- భూ దందాలతో వైసిపి నేతల అరాచకాలు
- టీడీపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



తెలుగుదేశం పార్టీ అధినేత పర్యటనకు వచ్చిన అశేష జనవాహినిని చూసి ఓర్వలేక, ఇక వైసీపీ పని అయిపోయిందని నిర్ధారణకు వచ్చిన ఆ పార్టీ నాయకులు డిప్రెషన్‌లో అవాకులు చవాకులు పేలుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. అవినీతి, అక్రమాలు, రౌడీయిజం, కబ్జాలు, భూ దందాలతో వైసీపీ నేతలు చేస్తున్న అరాచక పాలనతో ప్రజలు విసిగెత్తి ఉన్నారని, ఎప్పుడు ఎన్నికలు జరుగుతాయా.? వైసీపీని గద్దె దింపుదామా.? అని ప్రజలు ఎదురు చూస్తున్నారని, దానికి నిదర్శనమే మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లా కందుకూరు పర్యటన అని, పొరపాటున అపశ్రుతి దొర్లినందున వైసిపి నేతలు ఆ ఘటనను రాజకీయం చేస్తున్నారని నూకరాజు మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ మూడున్నరేళ్లలో ప్రపంచ బ్యాంకు నుంచి, రిజర్వ్ బ్యాంకు నుంచి, బాండ్లు తనఖా ద్వారా వేల కోట్ల రూపాయలు అప్పు చేసిందన్నారు. రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి కానరావడం లేదని మండిపడ్డారు.

## తెలుసుకోండి

### సంబరం

## 8న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

జిల్లా కేంద్రంలోని బాపూజీ కళామందిరంలో టిడిపి సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి కరపత్రాలను నిమ్మాడలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ ఎంపీ రామ్మోహన్‌నాయుడు విడుదల చేశారు. ఉత్సవాలు జయప్రదం చేయాలని అచ్చెన్న కోరారు.

### ఇదే మన ఖర్మ

## రాష్ట్ర ప్రజలకు శాపంగా మారిన వైసిపి ప్రభుత్వం

రాష్ట్ర ప్రజలకు వైసీపీ ప్రభుత్వం శాపంగా మారిందని టీడీపీ విజయనగరం జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయతీ కమిటీ అధ్యక్షురాలు బైరెడ్డి లీలావతి అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని రెండో వార్డు కొండపేటలో టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలోకి కూరుకుపోయిందని ఆరోపించారు.

### పిలుపు

## పింఛన్లు తొలగిస్తే టిడిపి ఆధ్వర్యంలో ఆందోళన

పేద ప్రజలకు నిబంధనల పేరుతో సామాజిక పెన్షన్లు, రేషన్ కార్డులు రద్దు చేస్తే టీడీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బుద్ద నాగ జగదీశ్వరరావు హెచ్చరించారు. నిబంధనల పేరుతో అనకాపల్లి జిల్లాలో ఎనిమిది నుంచి పది వేల పెన్షన్లు రద్దు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారని ఆరోపించారు. పెన్షన్లు కోత విధించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.

# విద్యార్థినులను ఇబ్బందులకు గురిచేసిన వారిపై చర్యలేవి?

విజయనగరం జిల్లా మెంటాడ మండలం పెదమేడపల్లి గ్రామంలో గల మోడల్ స్కూల్లో గతనెల 28న విద్యార్థినులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొరకు స్వాగతం పలికేందుకు మోడల్ స్కూల్ విద్యార్థినులను ఇబ్బందులకు గురిచేశారని, ఈ విషయమై విచారణ జరిపించి, భవిష్యత్తులో విద్యార్థినిలను ఇబ్బందులకు గురిచేసే ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతూ సోమవారం తెలుగు మహిళలు గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.

### ఎప్పటికి మోక్షం

## తక్షణం చర్యలు తీసుకోవాలి

రాష్ట్రంలో పాలన అధ్వాన్నంగా మారిందని, నాయకులు తమకు ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారని వారు మండిపడ్డారు. ప్రజల గురించి పట్టించుకోవడం లేదని, తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.



## గిరిజనుల మనుగడకు ముప్పు వాటిల్లితే ఊరుకోం

గిరిజనుల మనుగడకు ముప్పు వాటిల్లే ప్రభుత్వ విధానాలను సహించేది లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎంవీవీ ప్రసాద్, బొర్రా నాగరాజు పేర్కొన్నారు. కొయ్యూరు, రాజేంద్రపాలెం గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ర్యాలీలు చేశారు. మోసకారి జగన్ వద్దు చంద్రబాబే ముద్దు, కాబేయే ముఖ్యమంత్రి చంద్రబాబు రానున్న ఎన్నికల్లో వైసిపిని తరిమికొడదాం రాష్ట్రానికి సుపరిపాలన తీసుకొద్దాం అంటూ నినదించారు. అలాగే ప్రజల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. అనంతరం నియోజకవర్గంలోని ఐదు మండలాల పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కొయ్యూరులోని మాజీ ఎమ్మెల్యే ఎంవీవీ సత్యనారాయణ స్వగృహం ఆవరణలో నిర్వమించిన సమావేశంలో వారు మాట్లాడారు. గిరిజనుల మనుగడకు ముప్పు తెచ్చే హైడ్రో పవర్ ప్రాజెక్టు విషయంలో తాము వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు.



LISTEN

పార్వతీపురం మండలం సువిడిగాం పంచాయతీ ఉక్కాడవలస, కవిటీభద్ర పంచాయతీ ఏగిరెడ్డివలసలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు తదితరులు

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



అన్నమయ్య గేట్లు తెగి, రూయ ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక, జంగారెడ్డిగూడెం కల్తీ మద్యం వంటి వందలాది మరణాలకు కారణమైన జగన్‌పై హత్యానేరం ఎందుకు మోపలేదు.
- నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే

# వైసిపి దుర్మార్గ పాలనలో సామాన్యుడు బతకలేని పరిస్థితి: యనమల కృష్ణుడు

-ఇంటింటికి వెళ్లి సమస్యలపై ఆరా
- సామాన్యులపై పన్నుల భారం

తొండంగి మండలం, ఎ.కొత్తపల్లి గ్రామంలో గ్రామ టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో తుని టీడీపీ ఇంచార్జ్ యనమల కృష్ణుడు పాల్గొని ప్రజల సమస్యలు తెలుసు కున్నారు.అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సామాన్యులపై భారాన్ని మోపుతూ వైసిపి ప్రభుత్వం దుర్మార్గ పాలన కొనసాగిస్తుందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక సిమెంటు, ఇసుక, గ్యాస్, పెట్రోల్ ధరలు సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోయాయన్నారు.



LISTEN

తుని నియోజకవర్గంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో చొక్కా అప్పారావు, పీకేటీ హరిక్రిష్ణ, మురాలశెట్టి సత్యనారాయణ, వనపర్తి రాజా, యడ్ల సూరిబాబు, జక్కాన రాము నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షిప్తం

ఉత్సాహం

### మొడియం ఇంటి వద్ద నూతన సంవత్సర సందడి

తెలుగు దేశం నాయకులు పోలవరం మాజీ శాసన సభ్యులు మొడియం శ్రీనివాస్ స్వగ్రామం రాజా నగరం, బుట్టాయి గూడెం మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభా కాంక్షలు తెలియజేశారు. మొడియం శ్రీనివాస్ ఏర్పాటు చేసిన విందుకు భారీ సంఖ్యలో హాజరై స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

మీకోసం

### ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటా: వేటుకూరి

నియోజకవర్గంలోని ప్రజలం దరికీ అందుబాటులో ఉంటానని ఉండి మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. నూతన సంవత్సర వేడుకలను భీమవరంలో ఆయన కార్యా లయంలో ఘనంగా నిర్వహిం చారు. ఉండి, భీమవరం నియోజకవర్గాల నుంచి టీడీపి అభిమానులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉండి మండలం వెలివర్రులో శివరామరాజు కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు.

మర్యాద

### చంద్రబాబుకు సీతారామలక్ష్మి శుభాకాంక్షలు

2023 జనవరి 1 నూతన సంవత్సరం పురస్కరించుకొని పశ్చిమగోదావరిజిల్లా అధ్యక్షు రాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి టీడీపి అధినేత నారా చంద్రబాబు నాయుడును కలిశారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వ కంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వైసిపి ప్రభుత్వ పాలనలో అవినీతి, అక్రమాలు ఎత్తిచూపడంలో జిల్లా నాయకులు ముందున్నారన్నారు.

# జోగయ్య శాంతియుత దీక్ష చేపడితే అరెస్టు చేయడం దారుణం

కాపు రిజర్వేషన్ల కోసం శాంతి యుతంగా దీక్ష చేపట్టాలని నిర్ణయించుకున్న కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు చేగొండి హరిరామ జోగయ్యను పోలీసులు అక్రమంగా అదుపు లోకి తీసుకుని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడాన్ని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి ఇంచార్జి బడేటి చంటి తీవ్రంగా ఖండించారు.
జోగయ్యను కలిసేందుకు టిడిపి నాయకులతో కలిసి ఆసుపత్రికి వచ్చిన బడేటి చంటిని పోలీ సులు లోనికి వెళ్లేందుకు అను మతించలేదు.చంటి మీడియాతో మాట్లాడుతూ జోగయ్య దీక్ష వలన ప్రభుత్వానికి ఇబ్బంది వస్తుందన్న భయంతో అరెస్టు చేశారన్నారు.

మంచిది కాదు

### జోగయ్య ఆరోగ్య పరిస్థితి తెలపాలి

జోగయ్య ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు హెల్త్ బులిటెన్ విడుదల చేయకపోవడంతో కాపు నేతలు, జోగయ్య అభిమానుల్లో ఆందోళన వ్యక్తం అవుతోందని బడేటి అన్నారు. ఆయనకు ఏమి జరిగినా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన పేర్కొన్నారు.

అసంతృప్తి

# వైసిపి నుంచి తెలుగుదేశంలోకి 50 మంది చేరిక

కొయ్యలగూడెం మండలం, తారకరామనగర్‌లో వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలోకి 50 మంది చేరారు. వారికి నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొరగం మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి అసమర్థ అస్తవ్యస్త పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని, దానికి ఉదాహరణే వైసిపిని వీడి టీడిపిలో చేరికలు అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి అని బొరగం అన్నారు. అందుకు అందరూ కలిసి పనిచేయాలన్నారు.



LISTEN

తారకరామ నగర్‌లో వైసిపి నుంచి తెలుగు దేశం పార్టీలో పలువురు చేరారు. వారిని ఆహ్వానించి పార్టీ కండువా కప్పుతున్న బొరగం శ్రీనివాసులు

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ప్రజల సమస్యలు తీర్చకుండా ఎప్పుడూ ప్రతిపక్షాలపై పడి ఏడుస్తున్నారు. కందుకూరు ఘటనలో ఎనిమిది మంది మృతిచెందితే, రాజకీయం చేయడం సరికాదు.

– గద్దె రామ్మోహన్, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే

## సంక్షిప్తం

మేముసైతం

### రక్తదానం వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని టీడీపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో, ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో ఈనెల 23న నిర్వహించే రక్తదాన శిబిరం వాల్ పోస్టర్‌ను టీడీపి అధినేత చంద్రబాబు ఆవిష్కరించారు. అమరావతిలోని నేలపాడు వద్ద జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పాల్గొంటారు. ఈ ఆవిష్కరణలో టీడీపి లీగల్ సెల్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సంబరం

### టీడీపి విజయం కోసం కలిసిమెలిసి పనిచేయాలి

కొత్త సంవత్సరంలో పల్నాడు జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, వచ్చే ఎన్నికల్లో టీడీపికి విజయం చేకూర్చేందుకు కలిసి పనిచేయాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. పల్నాడు జిల్లా టీడీపి కార్యాలయంలో జరిగిన వేడుకల్లో టీడీపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోను గుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షుడు కడి యాల వెంకటేశ్వరరావు పాల్గొ న్నారు. విభిన్న ప్రతిభావంతులతో కేకు కట్ చేయించారు.

ఆగ్రహం

### వన్‌టౌన్‌లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలోని 37వ డివిజన్‌లో టీడీపి నాయకులు పర్యటిం చారు. డివిజన్ అధ్యక్షుడు పిల్లా సుదర్శన్ ఆధ్వర్యంలోని నాయ కులు రమణయ్య కూల్‌డ్రింక్ షాపు వద్ద నుంచి పర్యటన మొదలుపెట్టారు. వన్‌టౌన్‌లోని చిరు వ్యాపారుల నుంచి సమస్యలు అడిగి తెలుసు కున్నారు. టీడీపి యూనిట్ ఇన్‌చార్జి సోలంకి రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేట టిడిపిలో నూతనోత్తేజం
# కొత్త వత్సరానికి ఘన స్వాగతం

కొత్తగా

నూతన సంవత్సరం సందర్భంగా నరసరావుపేట టిడిపిలో నూతనోత్సాహం నెలకొంది. 2022 సంవత్సరమంతా టిడిపి నరసరావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి చదలవాడ అరవింద బాబు చేసిన పోరాటాలు, ప్రజల్లో చైతన్యం తెచ్చిన పలు కార్యక్రమాలు విజయవంతం కావడం.. వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం తథ్యమని కార్యకర్తలు భావిస్తున్నారు. దీంతో 31వ తేదీ అర్ధరాత్రి జరిగిన వేడుకలకు భారీగా కార్యకర్తలు, నాయకులు తరలివచ్చి అరవిందబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పదివేల మందికి విందు భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం అరవిందబాబు మాట్లాడుతూ కొత్త సంవత్సరం టిడిపికి సరికొత్త బలం తీసుకొచ్చిందని, అధినేత చంద్రబాబు ఆదేశాలు మేరకు బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ విధ్వంస పాలనపై ప్రజల్లో చైతన్యం తేగలిగామ న్నారు. యువనేత లోకేశ్ 'యువగళం' పేరిట పాదయాత్ర చేపట్టడం కోట్లాది మంది టిడిపి కుటుంబ సభ్యులకు కొత్త సంవత్సర కానుకన్నారు.

ఘనంగా

### భారీగా వచ్చిన టిడిపి శ్రేణులు

నూతన సంవత్సర వేడుకలకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. నరసరావుపేటలోని పార్టీ కార్యాలయం జనప్రవాహమైంది. పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మైలవరంలో ఇంటింటికీ పర్యటిస్తూ, స్థానికుల సమస్యలు తెలుసుకుంటూ, కార్యకర్తలతో సరదాగా మాట్లాడుతున్న మాజీ మంత్రి దేవినేని ఉమా



LISTEN

నరసరావుపేటలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో భారీగా తరలివచ్చిన టీడీపి కార్యకర్తలకు అభివాదం చేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి చదలవాడ అరవిందబాబు తదితరులు

మండిపాటు

### వైసిపి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేద్దాం: దేవినేని ఉమా

అరాచకాలు, అక్రమాలు, దోపిడీలు, దౌర్జన్యాలతో పాలిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. మైలవరం పట్టణంలోని స్థానిక నాయకులతో కలిసి సోమవారం ఆయన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఇంట్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఈ రాష్ట్రం ఉందంటే ఆర్థిక కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయి సామాన్యులు తినడానికి కూడా ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిందన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పులమయంగా మార్చేసి, ప్రతి ఒక్కరి నెత్తిమీద అప్పుల మూట పెట్టిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఛీదరించుకునే స్థాయికి ఈ ప్రభుత్వం దిగజారిపోయిందన్నారు. కొత్త ఏడాదిలో టిడిపి విజయాన్ని కాంక్షిస్తూ, ప్రజలందరూ ఏకమై వైసిపి నాయకులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



గుంటూరులో జరిగిన అపశ్రుతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మా కుటుంబ సభ్యులైన టిడిపి కార్యకర్తల మృతి పార్టీకి తీరనిలోటు. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం.

- ముత్తుముల అశోక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే

ఉల్లాసంగా

ఆనందం

## వేనాటి సతీష్‌కు టిడిపి నాయకుల శుభాకాంక్షలు

సూళ్లూరుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దొరవారిసత్రం, తడ, సూళ్లూరుపేట మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సందడి చేశారు. కొత్త సంవత్సరం సందర్భంగా తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి కి పలువురు శాలువాలు కప్పి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆశాభావం

## నూతనవత్సరంలో అందరికీ మంచి జరగాలి

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర లను నగరంలోని వారి నివాసాలలో మర్యాదపూర్వకంగా కలిశారు. సంవత్సరంలోకి అడుగుపెడుతున్న వేళ అందరికీ శుభం కలగాలని కోరుకుంటున్నానని అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు.

సంతోషం

## ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 33వ డివిజన్ టిడిపి కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. తెలుగు యువత నాయకులు పి. లోకేష్ , కె. పవన్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని, భగవంతుడు మంచి ఆరోగ్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.



LISTEN

గూడూరు పట్టణం 14వ వార్డు -హెడ్ పోస్ట్ ఆఫీస్ ఏరియా ప్రాంతం నందు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మట్లాడుతున్న గూడూరు టిడిపి ఇన్‌చార్జి డా॥ పాశిం సునీల్

# సంక్రాంతి పండుగకైనా కందిపప్పు, పంచదార అందుతుందా?

ఇదేం ఖర్మ

తెలుగు వాకిళ్లలో ప్రధాన పండగ సంక్రాంతి. ఈ పర్వదినాన కూడా ఈసారి సగం మంది కార్డుదారులకు కందిపప్పు అందే పరిస్థితి లేకుండా పోతోంది. పౌరసరఫరాల దుకాణాల ద్వారా ప్రతి నెలా పంపిణీ చేసే కందిపప్పు, పంచదార సరకులను సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెల కోటాలో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ నిలిపివేసింది. దీంతో వినాయకచవితి, విజయదశమి, దీపావళి పర్వదినాల్లో బియ్యం మాత్రమే కార్డుదారులకు అందింది. గత నెలలో బియ్యం, చక్కెర వంద శాతం కుటుంబాలకు అందించగా, కందిపప్పు సగం మందికే ఇచ్చారు. జనవరి నెల కోటాకు సంబంధించి షెడ్యూల్ ప్రకారం ఆదివారం నుంచి ఎండీయూ వాహనాల ద్వారా ఇంటింటా సరకుల పంపిణీ ప్రారంభించారు. అయితే ఈ నెలలోనూ కందిపప్పు సగం కుటుంబాలకే అందనుంది. జిల్లాలో 6,55,525 బియ్యం కార్డులున్నాయి. ఆయా కుటుంబాలకు ప్రతి నెలా అర కిలో పంచదార, కిలో కందిపప్పుతో పాటు, మనిషికి 5 కిలోల చొప్పున బియ్యాన్ని ప్రభుత్వం రాయితీపై పంపిణీ చేస్తోంది. ఇటీవల పంచదార, కందిపప్పును అరకొరగానే అందిస్తోంది. ప్రతి నెలా కార్డుదారులకు సరఫరా నిమిత్తం జిల్లాకు 655 మెట్రిక్ టన్నుల కందిపప్పు అవసరం అవగా.. అందుకు జనవరి నెల కింద 365 మెట్రిక్ టన్నులు మాత్రమే జిల్లాకు కేటాయించారు.

ఏం చేయాలి

### బయట మార్కెట్‌లో కొనలేకపోతున్నాం

రేషన్ దుకాణంలో కందిపప్పు పంపిణీ చేయకపోవడంపై పేదలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో ధరలు ఎక్కువగా ఉన్నాయని, తాము కొనుగోలు చేయలేకపోతున్నామని వారు వాపోతున్నారు.



LISTEN

మార్కాపురం టిడిపి ఇన్‌చార్జి కందుల నారాయణరెడ్డి కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేసి ఆయనకు తినిపించారు.

## సందడిగా కొత్త సంవత్సరం స్వాగతం

ఒంగోలులో సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి బి. ఎన్. విజయ్ కుమార్ కార్యాలయంలో వారి అభిమానులు నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, సీనియర్ నాయకులు గుమ్మడి సాయిబాబు, బాపట్ల పార్లమెంట్ ఎస్సి సెల్ అధికార ప్రతినిధి రంపాతోటి అంకారావు, కాకర్ల వరప్రసాద్ (చిన్న ), ఉన్నం సుబ్బారావు, చేకూరపాడు గ్రామ సర్పంచ్ కొమ్మినేని రమేష్ బాబు, బాపట్ల పార్లమెంట్ సాంస్కృతిక విభాగ సెక్రటరీ నందిగం కోటయ్య సునీల్ రెడ్డి పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



అభివృద్ధి మరిచి, అవినీతిలో కూరుకుపోయిన రాష్ట్ర ప్రభుత్వ మిది. ప్రతిసారీ కోర్టు నుంచి మొట్టికాయలు తింటున్నా వైసిపి నేతలకు ఇంకా బుద్ధి రావట్లేదు.

– అమర్నాథ్ రెడ్డి, టిడిపి చిత్తూరు నేత

## సంక్షిప్తం

ఆనందంగా

### వైసిపి నుంచి భారీగా టీడిపిలోకి చేరికలు

శ్రీసత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలోని బాలాజీనగర్‌లో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో వైసిపి నుంచి పలువురు కార్యకర్తలు టిడిపిలో చేరారు. తొలుత శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామికి, షిరిడి సాయిబాబా దేవాలయంలో పూజలు నిర్వహించి అనంతరం టిడిపి కండువా కప్పుకొన్నారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలోని 20 కుటుంబాలకు చెందినవారు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.

నిరసనగా

### తిరుపతిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం శనివారం తిరుపతిలోని 29వ వార్డులో జరిగింది. టిడిపి తిరుపతి ఇన్‌చార్జి సుగుణమ్మ ఆధ్వర్యంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తొలుత కందుకూరు మృతులకు సంతాపం తెలిపారు. అనంతరం స్థానికులతో మాట్లాడారు. క్లస్టర్ ఇన్‌చార్జి బుల్లెట్ రమణ, పార్టీ సీనియర్ నాయకులు రామూర్తి రాయల్ తదితరులు పాల్గొన్నారు.

ఆగ్రహంగా

### కమలాపురం పంచాయతీ ఆఫీస్ మార్పు సరికాదు

కడప జిల్లాలోని కమలాపురం గ్రామ పంచాయతీ కార్యాల యాన్ని నగర పంచాయతీ కార్యాలయంగా మార్చడాన్ని టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు అంకిరెడ్డి, జిల్లా ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు షేక్ ఖాదర్ భాష తప్పుబట్టారు. కమలా పురం మాజీ ఎమ్మెల్యే పుల్లారెడ్డి సర్పంచ్‌గా ఉన్నప్పటి నుంచి గ్రామ ప్రజలకు ఈ కార్యాలయం అందుబాటులో ఉందని, అభి వృద్ధి పేరిట ఎమ్మెల్యే రవీంద్ర నాథ్‌రెడ్డి మార్చడం సరికాదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి.. కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలంలో పర్యటిస్తూ స్థానికుల సమస్యలు నమోదు చేసుకుంటున్న టిడిపి నేతలు

కలిసికట్టుగా

### ఏర్పేడులో ఇంటింటికీ తిరిగిన టిడిపి నేతలు

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..లో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం రాజుల పాల్యం, పల్ల పంచాయ తీల్లో సోమవారం టిడిపి నేతలు పర్యటించారు. వైసిపి అవినీతిని ఇంటింటికీ వెళ్లి వివరించారు. నిత్యావసరాల ధరల పెరుగుదల, ఇసుక మాఫియా, కరెంటు చార్జీల పెంపు, వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పెన్షన్ల తీసివేతపై మండిపడ్డారు. అనంతరం రోడ్ల దుస్థితిని పరిశీలించారు. చిరు వ్యాపారుల్ని కలిసి సబ్సిడీ రుణాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'యువగళం' యాత్రకు అండగా నిలిచి విజయవంతం చేద్దాం

**టిడిపి నాయకులు, కార్యకర్తలకు ఎమ్మిగనూరు ఇన్‌చార్జి బీవీ జయనాగేశ్వరరెడ్డి పిలుపు**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన 'యువగళం' పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి ఎమ్మిగనూరు ఇన్‌చార్జి బీవీ జయనాగేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మిగనూరులోని టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అభివృద్ధి మరిచిన వైసిపి నేతలు రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రగా మార్చార న్నారు. యువత సమస్యలు తీర్చేం దుకు బయల్దేరిన లోకేశ్ 'యువగళం'కు మద్దతుగా నిలవాలన్నారు. పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి లేక నిరాశ, నిస్పృహలో యువత కొట్టుమిట్టాడుతోందన్నారు. ఇలాంటి సమయంలో వారికి అండగా ఉండాలనే ఉద్దేశంతో యువత హక్కులు, సమస్యలపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పాదయాత్ర చేస్తున్నారని చెప్పారు. ఈ యాత్ర రాష్ట్రంలో సుమారు 100కు పైగా నియోజకవర్గాల్లో కొనసాగు తుందని, 96862 96862 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి యువగళం పాదయాత్రలో భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మండిపాటు

### శవ రాజకీయాలు మానండి

కందుకూరు సభలో ఎనిమిది మృతి చెందడం, గుంటూరులో జనతా వస్త్రాల పంపిణీలో ముగ్గురు చనిపోవడం అనుకోని పరిణామాలని, వాటిని రాజకీయం చేయడం సరికాదని జయనాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు.



LISTEN

ఎమ్మిగనూరు చంద్రబాబు సభలో గుండె పోటుకు గురై మరణించిన నరసన్న కుటుం బానికి రూ.5 లక్షల చెక్కు ఇస్తున్న నేతలు

# రాష్ట్రీయం

చైతన్యరథం
https://www.telugudesam.org/

> జీఎస్టీ వసూళ్లలో 26% పెరుగుదల, ప్రతినెల రాబడి 12 వేలకోట్లపైనే ఉన్నా అప్పులు చేయడం ఆపని సర్కార్. కొత్త పరిశ్రమలు రావు, జీతాల దిక్కే లేదు, బిల్లులు రాక ఎదురుచూపులు, జనం సొమ్ము ఎటుపోతుంది జగన్. - దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి





LISTEN

కొండపల్లి మున్సిపాలిటీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, టిడిపి నాయకులు తదితరులు

అపశృతి

## అపశృతి జరగడం బాధాకరం: ధూళిపాళ్ల

గుంటూరులో ఉయ్యూరు ఫౌండేషన్ నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల కార్యక్రమంలో అపశృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. అధికార పార్టీలోని మంత్రులు, నాయకులు దిగజారి మాట్లాడుతున్నారు. చనిపోయిన కుటుంబాలకు సహాయం అందించాల్సిందిపోయి విమర్శలు చేయడం సరికాదు చంద్రబాబు వెళ్లిపోయిన తరువాత ముగ్గురు చనిపోవడం మాకు బాధ కలిగించిందన్నారు. జగన్ శవరాజకీయాలు చేయడం, శవాలమీద పేలాలు ఏరుకోవడం మానాలన్నారు. సామాజిక స్పృహతో చేసే కార్యక్రమంలో బాధ్యత గల నాయకుడిగా చంద్రబాబు పాల్గొన్నారు. నిర్వాహకులు ఉయ్యూరు ఫౌండేషన్ మరియు టీడిపి మృతుల కుటుంబాలకు అండగా నిలిచారన్నారు.

ప్రచార ఆర్భాటం

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ? ఆకలి కేకలు

### చికిత్స మాత్రమే ఉచితం.. ఆహారం ఖర్చు రోగులదే
### సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందలలోనే ఆకలి కేకలు

ఆరోగ్యశ్రీ పథకం ద్వారా మంచి వైద్యం అందిస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వం.. రాష్ట్రంలో పలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇన్‌పేషంట్ రోగులకు భోజనం పెట్టడం లేదు. చాలా చోట్ల రోగులకు ఆకలికేకలు తప్పడం లేదు. గుత్తేదారులకు లక్షల్లో బిల్లుల పెండింగ్ పెట్టడంతో భోజన పంపిణీలో ఇబ్బందులు ఎదురువుతున్నాయి. చికిత్స ఉచితమైనా ఆహార ఖర్చు తడిసిమోపెడు అయ్యేసరికి రోగులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో ఇన్‌పేషెంట్లకు అందించే ఆహారంలో నాణ్యత ఉండాలని.. ఆసుపత్రుల నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదని, 2021 మార్చి 2న ముఖ్యమంత్రి జగన్ చెప్పుకొచ్చారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో ఇన్‌పేషెంట్లకు కొన్ని ఆసుపత్రుల్లో భోజన సరఫరా స్తంభించింది. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో ఏజెన్సీలు భోజనం పెట్టట్లేదు. దీనివల్ల ఒక్కో రోగిపై రోజుకు సగటున 150 నుంచి 250 వరకు ఆర్థికభారం పడుతోంది. రోగుల సహాయకుల భోజనాల ఖర్చు పేద కుటుంబాలను మరింత కుంగదీస్తోంది. ఆరోగ్యశ్రీ కింద చేరినవారికీ మూడుపూటలా ఆహారాన్ని ఉచితంగా అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రుల్లోని ఇన్‌పేషెంట్లకు భోజన సరఫరా నిమిత్తం ఏడాదికి 15 కోట్ల వరకు ఖర్చవుతోంది. ఆసుపత్రుల వారీగా టెండరు పొందిన గుత్తేదారులకు ప్రభుత్వం సకాలంలో చెల్లించలేకపోతోంది. దీంతో పలుచోట్ల ఏజెన్సీలు చేతులెత్తేస్తుండగా సూపరింటెండెంట్లు బతిమలాడుకుంటున్నారు. మన్యం జిల్లా సాలూరు ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు భోజనాన్ని అందించే గుత్తేదారుకు రూ.12 లక్షల వరకు బకాయిలు ఉన్నాయి. దీనివల్ల భోజన సరఫరాకు వెనుకంజ వేస్తుండడంతో గుత్తేదారును ఒప్పిస్తూ నెట్టుకొస్తున్నామని సూపరింటెండెంట్ తెలిపారు. సీఎం జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న వైయస్ఆర్ జిల్లా పులివెందులలోని వంద పడకల ప్రాంతీయ ఆసుపత్రిలో కొన్నేళ్లుగా భోజన సరఫరా నిలిచింది. ఆసుపత్రుల్లో భోజనాలు పెట్టకపోయేసరికి ఇంటి నుంచి తెప్పించుకొని.. లేదంటే బయట నుంచి తెచ్చుకొని రోగులు, రోగుల సహాయకులు ఆకలి తీర్చుకుంటున్నారు.

సాయం

## మన్నవ మోహనకృష్ణ ఆర్థిక సాయం

గుంటూరులో జనతా వస్త్రాల పంపిణీలో చనిపోయినవారి కుటుంబాలకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, నాట్స్ మాజీ అధ్యక్షులు, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ మన్నవ మోహనకృష్ణ ఆర్థిక సాయాన్ని అందించనున్నారు. ఒక్కొక్క కుటుంబానికి రూ.3 లక్షల ఆర్థిక సహాయన్ని మన్నవ ప్రకటించారు. అలాగే క్షతగాత్రులకు మన్నవ మోహనకృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా అన్ని విధాలుగా అండగా ఉంటానని పేర్కొన్నారు. చనిపోయిన వారి పవిత్ర ఆత్మలు శాంతించాలని మన్నవ మోహనకృష్ణ ప్రార్థించారు.



జోష్

## కుప్పంలో చంద్రబాబు పర్యటన

మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత, కుప్పం ఎమ్మెల్యే చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గం పర్యటన ఖరారు అయినట్లు ఆయన వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ సోమవారం పేర్కొన్నారు. 4వ తేదీన శాంతిపురం మండలం, 5వ తేదీన కుప్పంలో నాలుగు మండలాల నాయకులతో సమావేశాలు, 6వ తేదీన గుడిపల్లి మండలంలో పర్యటించనున్నారు. చంద్రబాబు పర్యటన విజవంతం చేయడానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు.

# టిడిపితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

టిడిపితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని మాజీ మంత్రి అమర్నాథ్‌రెడ్డి అన్నారు. పలమనేరు రూరల్ కొలమాసనపల్లి పంచాయతీకి చెందిన పలువురు వైసిపి నాయకులు సోమవారం మాజీ మంత్రి అమర్నాథ్‌రెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ మేరకు కొలమాసనపల్లికు చెందిన కుమార్, విజయ్, దుగ్గినవారిపల్లికు చెందిన చంద్ర, భాస్కర్‌లు తమ అనుచరులతో కలిసి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి కండువాను వేసి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



LISTEN

టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి అమర్నాథ్‌రెడ్డి

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1831



సావిత్రిబాయి పూలే జయంతి, సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్‌పూలే భార్య.




చైతన్యరథం

మంగళవారం, 3 జనవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్‌టి రామారావు



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్‌టీ రామారావును కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న కింజరాపు ఎర్రన్నాయుడు

## ప్రజాధనం వృధాకు సదా సిద్ధం!

ప్రజలు పడే బాధలతో, దానిపై వచ్చే విమర్శలతో జగన్ సర్కార్‌కు సంబంధమే లేదు. అనుకున్నది మొండిగా చేయడమే రివాజుగా పెట్టుకోంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని కూడా ఖాతరు చేసే పనే లేదు. దానికి చక్కటి తాజా ఉదాహరణ వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్ల బిగింపు అని చెప్పుకోవచ్చు. అసలు మోటార్లకు మీటర్లు అక్కరలేదని కేంద్రం చెప్పినా, ఫీడర్ల స్థాయిలో ఏర్పాటు చేస్తే సరిపోతుందని ఇంధన శాఖ స్పష్టం చేసినా వైసీపీ సర్కార్ ఖాతరు చేయడం లేదు. ఎవరేమనుకున్నా తను అనుకున్నది చేయటంలో జగన్ మించిన వారు ఉండరు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిండా అప్పుల్లో మునిగిపోయి ఉంది. ఉద్యోగుల సకాలంలో జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు. కాంట్రాక్టు పెండింగ్ బిల్లులకు మోక్షమే లేదు. ఆర్థిక వ్యవస్థ ఇంత దుర్భరంగా స్థితిలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 5,600 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేయబోతున్నది. విద్యుత్ డిస్కాం అప్పుల భారంతో కుంగిపోయి ఉంటే ఏమాత్రం అవసరం లేని స్మార్ట్ మీటర్ల కోసం అన్ని కోట్ల డబ్బులు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉందా? ఇందులో రహస్యమేమి లేదు. అస్మదీయులకు లబ్ధి చేకూర్చడానికే అన్నది నగ్నసత్యం. దీనికి తోడు జగన్ ప్రభుత్వం అడ్డగోలు సమర్థనలు. ఇచ్చుకోవడం విచిత్రంగా అనిపిస్తూ ఉంటుంది. ఈ మొత్తంలో రాష్ట్ర ప్రభుత్వంపై పడేది రూ. 4000 కోట్లేనని, మిగతా రూ. 1,600 కోట్లు కేంద్రం గ్రాంట్‌గా ఇస్తోందని వైసీపీ సర్కార్ అంటున్నది.

## ఢిల్లీ టూర్లపై రహస్యమెందుకు?

ముఖ్యమంత్రి అన్నాక ఢిల్లీ వెళ్లడం ప్రధాని, ఇతర కేంద్ర మంత్రులను కలవడం, రాష్ట్రానికి కావాల్సిన అవసరాలు తీర్చమని అడగడం తప్పులేదు కాని తిరిగి వచ్చాక ఫలాన వాళ్ళను ఫలానా విషయం అడిగానని, వారి స్పందన ఇలా ఉందన్న విషయాన్ని మీడియా ద్వారా ప్రజలతో పంచుకునే రివాజు గతంలో ఉండేది. ప్రస్తుత సీఎం మాత్రం దీనికి చాలా దూరంగా ఉంటున్నారు. ఢిల్లీ పర్యటనపై రహస్యం ఏంటో అర్థం కాదు. అలా చేస్తే నిజాలు ఏమిటో ప్రజలకు కూడా తెలుస్తాయి. తన సొంత మీడియాలో డప్పు వేయించుకుంటే సరిపోతుంది, ఇతర పత్రికలతో మనకు పని ఏమిటన్న అహంకార ధోరణి సీఎం జగన్ వైఖరిలో స్పష్టంగా కనిపిస్తోంది.

## పేదల్లో అసహనానికి నిదర్శనం: చంద్రబాబు సభలకు జనసునామీ




శ్రీనివాస ప్రసాద్

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు సభలకు జనం పోటెత్తుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడ పర్యటించినా ఇదే పరిస్థితి. అయితే గతంలో ఎన్నడూ లేనివిధంగా కందుకూరు, గుంటూరు వంటి చోట్ల అపశృతులు చోటుచేసుకోవడం దురదృష్టకరం. చంద్రబాబు సభలకు గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీగా జనం ఎందుకు తరలి వస్తున్నారు? వారంతా స్వచ్ఛందంగా వస్తున్న వారే. వలంటీర్‌లకు, డ్వాక్రా సంఘాలను టార్గెట్‌లు విధించటం, డబ్బు లేదా బిర్యానీ ప్యాకెట్‌లు అందజేసి బస్సుల్లో తరలించడం వంటివి లేకుండానే స్వచ్ఛందంగా తరలి రావడం అధికార పార్టీని సహజంగానే ఆలోచనలో పడేసింది. ప్రభుత్వ విధానాల పట్ల వ్యతిరేకతకు ఇది దర్పణం పడుతుంది. అంతేగాక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కరవై, అదే సమయంలో నిత్యావసర ధరలు, వంట గ్యాస్, విద్యుత్ చార్జీల భారం కారణంగా దాదాపు అన్ని వర్గాల్లో అసంతృప్తి పేరుకుపోతుంది. సంక్షేమ పథకాల ద్వారా వారికి వచ్చే లబ్ధి కంటే, బాదుడే బాదుడు కారణంగా పేదలపై పడే భారం అధికంగా ఉండటంతో ప్రభుత్వం పట్ల చోటుచేసుకున్న అసహనం తారస్థాయికి చేరుకుంది. ఫలితంగా ప్రజలలో పునరాలోచన మొదలైంది. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వున్నప్పటి పరిస్థితులతో వారి దైనందిన జీవితాన్ని బేరీజు వేసుకోవటం ప్రారంభించారు. దీంతో వివిధ వర్గాల ప్రజలు ఒక్కసారిగా రోడ్డు మీదకు వచ్చి ప్రభుత్వంపై అసంతృప్తిని బాహాటంగానే వెళ్లగక్కుతున్నారు. ఈ పరిణామం అధికార పార్టీ నాయకులకు మింగుడుపడటం లేదు. కొన్ని చోట్ల ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ చంద్రబాబు సభలకు జనం తరలి వెళ్లకుండా అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు వెలువడుతున్నాయి. వేలాదిగా జనం తరలి వస్తున్నప్పటికీ అందుకు తగిన విధంగా పోలీసు బందోబస్తు కల్పించక పోవటం సైతం అనుమానాలకు ఆస్కారం కలిగించేదిగా వుంది.



WATCH

LISTEN

# ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



> గుంటూరు ఘటనలో ముగ్గురు చనిపోవడం బాధకరం. వారు చనిపోలేదు చంపేశారు. ఇవి మూమ్మాటికి వైసిపి హత్యలే 200 మంది పోలీసు ప్రొటెక్షన్ ఉంటే ఎలా చనిపోయారు.
>
> - బొండా ఉమా, మాజీ ఎమ్మెల్యే

## ఏమన్నారంటే



### సిఎంకు "ది గ్రేట్ లైయర్" అవార్డు ఇవ్వాలి: గోరంట్ల

పేదల పెన్షన్‌పై మాట ఇచ్చి, తప్పిన సిఎం జగన్‌కు "ది గ్రేట్ లైయర్" అని అవార్డు ఇవ్వాలని ప్రజలు అనుకుంటున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. టీడిపి హయాంలో 54 లక్షల మందికి పెన్షన్ ఇచ్చామన్నారు. ఇవ్వలేదని సిఎం జగన్ నిరూపిస్తే టిడిపిని రద్దు చేస్తామని సవాల్ విసిరారు. సవాల్‌కు ముఖ్యమంత్రి సిద్ధమేనా అని ప్రశ్నించారు. పెన్షన్ పెంచుతామని మాట ఇచ్చి, ముఖ్యమంత్రి జగన్ మాట తప్పడం వల్ల ఇప్పటి వరకు ఒక్కో పెన్షన్ దారుడు రూ. 33 వేలు నష్ట పోయారన్నారు. పెన్షన్లపై పిచ్చి లెక్కలు చూపెడుతున్నారన్నారు.



### సిఎం స్కెచ్ ప్రకారమే తొక్కిసలాట: వర్ల రామయ్య

గుంటూరు ఘటన సిఎం స్కెచ్ ప్రకారమే జరిగిందని మాజీ ఎమ్మెల్యే వర్ల రామయ్య అన్నారు. గుంటూరులో పోలీసు వారి ఆదేశాలతో, పోలీసు వారు చెప్పినట్టుగా సభ జరిగి చంద్రబాబు వెళ్లిపోయిన తరువాత తొక్కిసలాట జరిగిందన్నారు. చనిపోయిన ముగ్గురు చనిపోయారా లేదా చంపేశారా అని సూటిగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సిఎం జగన్ సమాధానం చెప్పాలన్నారు. అధికారం కోసం ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. చంద్రబాబు హయాంలో క్రిస్మస్, సంక్రాంతి, రంజాన్ కానుకలిచ్చేవారని గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వం ఏర్పాడ్డక అలాంటి కానుకలివ్వకపోగా ఇచ్చే వారిపై రాజకీయం చేస్తున్నారన్నారు.



### గుంటూరు ఘటన ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం: నసీర్

ప్రభుత్వ, పోలీసుల నిర్లక్ష్యం, వైఫల్యంతోనే గుంటూరులో తొక్కిసలాట జరిగి అమాయకులు ప్రాణాలు పోగొట్టుకున్నారని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నసీర్ అహ్మద్ అన్నారు. ఇవి ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే. తొక్కిసలాట ఘటనపై ప్రాథమిక దర్యాప్తు కూడా పూర్తవకముందే ప్రెస్ మీట్ పెట్టి వాస్తవాలు కప్పిపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సరిపడ భద్రత ఇవ్వకుండా ఇచ్చామంటూ ఎస్పీ స్థాయి అధికారి మాట్లాడటం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమే అన్నారు. భారీ కార్యక్రమాన్ని నిర్వహించేటప్పుడు ప్రభుత్వం భద్రత ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.



### గుంటూరు ఘటనను రాజకీయం చేయడం తగదు: ఆనందబాబు

దురదృష్టకర సంఘటనను రాజకీయాలకు ఆపాదించే వారు మనుషులు కాదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనను పార్టీలకు అంటగడతారా అంటూ మండిపడ్డారు. జరిగిన సంఘటనపై తమకు పలు అనుమానాలు ఉన్నాయన్నారు. సంఘటన జరిగిన వెంటనే వైసీపీ నాయకుల పరామర్శ, సోషల్ మీడియా యాక్టివ్ కావటం అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. మహిళలపై అత్యాచారాలు జరిగినప్పుడు మహిళ కమిషన్ మాట్లాడదు కానీ చంద్రబాబుపై విమర్శలు చేయడానికి ముందు ఉంటుందని విమర్శించారు. ఏ ఘటన జరిగిన ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

## సైకిల్ రావాలి




LISTEN

రాష్ట్రంలో ప్రజలందరి నోట ఒకటే మాట సైకో పోవాలి సైకిల్ రావాలి వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపు తథ్యం



LISTEN

డీఎస్పీ సత్యనారాయణ మీద మంగళగిరి డిజిపి కార్యాలయంలో ఫిర్యాదు చేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న ఉమా, చింతమనేని

# కాలనీలకు కాంతులేవీ? స్తంభాలతో సరిపెట్టారు




జగనన్న కాలనీల్లో అంధకారం నెలకొంది. విద్యుదీకరణ పనులు సా...గుతుండటంతో లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 642 జగనన్న లేఅవుట్లు ఉన్నాయి. లక్ష ఐదువేల మందికి స్థలాలు ఇవ్వగా అందులో 75 వేల మంది ఇళ్ల నిర్మాణం కోసం ముందుకొచ్చారు. విద్యుదీకరణ కోసం కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. కొన్ని చోట్ల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసినా ఇళ్లలోనికి వెళ్లలేని స్థితి. జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలు చేపట్టే ప్రాంతాల్లో దొంగలు పడుతున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. విద్యుత్తు సౌకర్యం లేకపోవడంతో రాత్రివేళల్లో ఇనుప కడ్డీలు, రాళ్లు, ఇటుకలు ఎత్తుకెళు తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రాష్ట్రమంతటా ఇదే పరిస్థితి నెలకొంది. జగనన్న లేఅవుట్లలో సరిగా రోడ్లు లేవని, కొన్ని చోట్ల కేవలం స్తంభాలు మాత్రమే వేసి అధికారులు చేతులు దూలుపుకున్నారు. కొన్ని చోట్ల స్తంభాలు వేసి విద్యుదీకరణ పనులు జరగడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా పనులు త్వరగా జరగాలని కోరుకుంటున్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

చలికాలంలో ప్రయాణాలు చేయాల్సివస్తే బస్సు, కారులో చేయాలి. ద్విచక్ర వాహనంలో వెళ్లడం తగ్గించుకోవాలి. వెళ్లాల్సివస్తే తల, చెవులు కప్పిఉంచేలా క్యాప్ పెట్టుకోవాలి. క్యాప్ అందుబాటులో లేకుంటే కర్చీఫ్ చుట్టుకోవాలి.



# వింటర్ చాలా డేంజర్ ఈ జాగ్రత్తలు పాటిస్తే సరి



చలికాలం వచ్చిందంటేచాలు అనారోగ్య సమస్యలు వెంటాడతాయి. ముఖ్యంగా జలుబు, ముక్కు దిబ్బడ తదితర శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఇబ్బంది పెడుతుంటాయి. అవి దరి చేరకూడదంటే తప్పకుండా మీరు కొన్ని చిట్కాలను క్రమం తప్పకుండా పాటించాలి. వ్యాయామంతోపాటు కొన్ని ఆహార నియమాలను అలవరుచుకోవాలి.

చలికాలంలో చల్లనిగాలులు, పొగ మంచులోకి అస్సలు వెళ్లకూడదు.

తప్పకుండా వెళ్లాల్సివస్తే తప్పకుండా ఉన్ని వస్త్రాలను ధరించండి. తలమీద మంచు పడకుండా ఏదైనా వస్త్రం లేదా క్యాప్ ధరించండి.

చర్మం పొడిబారకుండా, పగుళ్లు రాకుండా ఉండాలంటే ఉదయం గోరవెచ్చని నీటిలో కొద్దిగా కొబ్బరి నూనె లేదా ఆలివ్ నూనె చుక్కలు వేసి స్నానం చేయండి. చలికాలంలో సాధారణ సబ్బులకు బదులు గ్లిజరిన్ సబ్బులను వాడండి.

విటమిన్-ఇ ఉండే మాయిశ్చరైజర్లు వాడాలి. వీలైనంత ఎక్కువ నీరు తాగండి. రోజూ కనీసం అరగంట వ్యాయామం చేస్తే కండరాలు ఉత్తేజితమవుతాయి. వెల్లులిని ఎక్కువగా తీసుకోండి. అలాగే సిట్రస్ జాతికి చెందిన పండ్లు తీసుకోండి. ఆహారాన్ని చల్లబడకుండా చూసుకోండి. వేడిగా ఉన్నప్పుడే తినేయండి. ఏదైనా ఆహారాన్ని తినే ముందు చేతులను శుభ్రం చేసుకోండి.

కడుపు నిండా కాకుండా, వీలైనంత తక్కువ తినడం మంచిది. రాత్రి వేళల్లో అన్నానికి బదులు చపాతీ లేదా పుల్కాలు తినండి.

## ఆరోగ్య చిట్కాలు

**1** బ్యాక్టీరియా మీ ఆరోగ్యాన్ని దెబ్బతీయకుండా ఉండాలంటే చేతులు శుభ్రపరుచుకోవాలి. ముఖ్యంగా తినేముందు హ్యాండ్ వాష్ చేసుకోవడం మరవొద్దు.



**2** వింటర్‌లో మీ చెవులకు, ముక్కుకు చలిగాలి తగలకుండా వస్త్రధారణ ఉండాలి. వేడి నీటితో స్టీమ్ చేయడం, వేడినీటిని పుక్కిలించడం చేయాలి. బయటకు వెళ్తే చెవులు, ముక్కు కవర్ చేసుకోవాలి.



**3** వింటర్ మొదలైందంటే చాలు చర్మం పొడిబారడం మొదలవుతుంది. పెదాలు కూడా పగులుతుంటాయి. అందరూ ఎదుర్కొనే సమస్యే ఇది. స్కిన్ పొడిబారకుండా మాయిశ్చరైజర్ ఉపయోగించాలి. కోల్డ్ క్రీమ్, పెట్రోలియం జెల్లీ రూపంలో వింటర్ క్రీమ్‌లు చాలా దొరుకుతాయి.

## హెల్ప్ డెస్క్

### వేడివేడి ఆహారాన్ని తింటే మంచిది

చలికాలంలో పదార్థాలు త్వరగా చల్లారిపోతాయి. అందుకే ఆహారం వేడిగా ఉన్నప్పుడే తినడం మంచిది. అర్ధరాత్రి వరకు రోడ్లపై తిరగకుండా రాత్రి 10 గంటలలకు పడుకోవడం మంచిది. ఈకాలంలో ఎదురయ్యే జుట్టు పొడిబారడం, చిట్లటం, చుండ్రు వంటివి రాకుండా జాగ్రత్తపడాలి. హెయిర్ డ్రైయ్యర్ వాడితే జుట్టు మరింత పొడిబారి, ఊడిపోతుంది. శరీరాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి. చలికాలంలో మూత్రం ఎక్కువగా వస్తుందని చాలామంది నీటిని తాగడం తగ్గిస్తారు. అలా చేయడం వల్ల శరీరంలో నీటి శాతం తగ్గి చర్మం పొడిబారిపోయే అవకాశం ఉంది. చలికాలంలో నిద్రలేచిన తర్వాత ఒళ్లంతా పట్టేసినట్లు ఉంటుంది. అలాంటపుపడు వ్యాయామం చేయడం వల్ల శరీరం హీట్ పెరిగి వెచ్చగా అవుతుంది. రెండు అరచేతులను రుద్దితే కూడా వేడిగా అవుతాయి.

# చలికాలంలో ఆరోగ్యానికి మేలు చేసే దానిమ్మ



శరీరానికి చలిని తట్టుకునే శక్తిని అందించడమే కాకుండా వైరల్ ఫీవర్లు, ఇతర అనారోగ్య సమస్యలు దరిచేరకుండా దానిమ్మ కాపాడుతుంది. అలాగే జ్ఞాపకశక్తి, ఏకాగ్రతను పెంచుతుంది. చాలామంది దీన్ని ఒలిచేందుకు బద్ధకిస్తారు. వీటిని దూరం పెడతారు. చలికాలంలో దీన్ని తినకపోతే ఆరోగ్యాన్ని కోల్పోతున్నట్లే. ఎందుకంటే ఇది కూడా యాపిల్ తరహాలోనే చలికాలంలో బోలెడన్ని పోషకాలు అందిస్తుంది. దానిమ్మలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరానికి మేలు చేస్తాయి. రోజుకు కనీసం కప్పుగింజలు తింటే చాలు శరీరంలోని చెడు కొవ్వులు దరిచేరవు. గుండెకు రక్త సరఫరాను దానిమ్మ మెరుగుపరుస్తుంది. ఆక్సిజనర్ సరఫరా సక్రమంగా జరిగేలా చేస్తుంది. దానిమ్మ తింటే అజీర్తి, కడుపునొప్పి, కడుపు ఉబ్బరం, వాంతులు వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ఈ సీజన్‌లో దొరికే నారింజ, యాపిల్, అరటిపండు తినాలి. అలాగే వెల్లులిని ఎక్కువగా తీసుకుంటే మంచింది. చలికాలంలో పదార్థలు త్వరగా చల్లరిపోతాయి. అందుకే ఆహారం వేడిగా ఉన్నప్పుడే తినడం మంచిది. అర్ధరాత్రి వరకు రోడ్లపై తిరగకుండా రాత్రి 10 గంటలకు పడుకోవడం మంచిది.



చైతన్యరథం
https://www.telugudesam.org/

రాహుల్ గాంధీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటిస్తే తనకు ఎటువంటి అభ్యంతరం లేదు. తాను ప్రధాని కావాలని కోరుకోవడం లేదు. అన్ని మిత్రపక్షాలతో మాట్లాడాలి.
-నితీష్‌కుమార్, బిహార్ ముఖ్యమంత్రి





# అద్దె ఇంట్లో మహిళ మృతదేహం సహచరుడు అదృశ్యం

అద్దెకుంటున్న ఇంట్లో ఒక మహిళ మృతిచెంది ఉండగా పోలీసులు కనుగొన్నారు. మృతురాలిని ఉత్తరప్రదేశ్‌లోని విలేజ్ పురా హర్‌లాల్‌కు చెందిన ప్రదీప్ సింగ్ భార్య పూనమ్ దేవి (36)గా పోలీసులు గుర్తించారు. ప్రాథమిక విచారణలో ఆమె 10 రోజుల క్రితం ఉత్తరప్రదేశ్‌లోని కర్మోలిలో నివసిస్తున్న సంజయ్‌తో అద్దెకు నివసించడానికి వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. గత గురువారం సాయంత్రం 6:30 గంటలకు పూనమ్, సంజయ్ ఇద్దరినీ చివరిసారిగా చూశానని ఇంటి యజమాని తెలియజేశాడు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు, అతను 2వ అంతస్తుకి వచ్చినప్పుడు అతను సగం తెరుచుకున్న తలుపు చూశాడు. యధాలాపంగా లోపలికి తొంగిచూడగా పూనమ్ శరీరంలో ఎలాంటి కదలికలు కనిపించలేదని పోలీసులకు తెలిపాడు. మృతురాలి శరీరంపై ఎలాంటి బాహ్య గాయాలు లేవని ఢిల్లీ పోలీసులు తెలిపారు. మహిళ మృతదేహాన్ని బీఎస్ఏ ఆస్పత్రి మార్చురీలో భద్రపరిచారు. ఆమె లైవ్-ఇన్ భాగస్వామి సంజయ్‌ను సంప్రదించగా అతని ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉన్నట్లు గుర్తించారని ఢిల్లీ పోలీసులు తెలిపారు. మరణించిన మహిళ భర్త, ఢిల్లీలోని షహదారా నివాసి ప్రదీప్ సింగ్‌ను సంప్రదించారు. అతనితో పూనమ్‌కు 2011లో వివాహమైంది. వారికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్నారని పోలీసులకు చెప్పారు. హత్యకు గల కారణాలను తెలుసుకోవడానికి పోలీసులు అన్ని కోణాల్లోనూ కసరత్తు చేస్తున్నారు.

ప్రమాదం

## పట్టాలు తప్పిన సూర్యనగ్రి ఎక్స్‌ప్రెస్

రాజస్థాన్‌లోని పాలి జిల్లాలో సోమవారం ఉదయం బాంద్రా టెర్మినస్-జోధ్‌పూర్ సూర్యనగ్రి ఎక్స్‌ప్రెస్‌కు చెందిన 11 కోచ్‌లు పట్టాలు తప్పాయి.అయితే ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని, నార్త్ వెస్టన్ రైల్వే ప్రతినిధి తెలిపారు. తెల్లవారుజామున 3.27 గంటలకు రాజ్‌కియావాస్-బమోదర మార్గంలో పట్టాలు తప్పడంతో అనేక రైళ్లు రద్దయ్యాయి.



సహకారం

## నేర పరిశోధనలపై భారత్-సౌదీ ఒప్పందంపై చర్చలు

భారతదేశం, సౌదీ అరేబియా క్రిమినల్ కేసులకు సంబంధించిన దర్యాప్తులో పరస్పరం అధికారిక సహాయాన్ని పొందేందుకు న్యాయ సహాయ ఒప్పందం (ఎంఎల్‌ఏటీ)పై సంతకం చేసేందుకు చర్చలు జరుపుతున్నాయి. భారతదేశం ఇప్పటివరకు 45 దేశాలతో ఎంఎల్‌ఏటీలపై సంతకం చేసింది.



అమానుషం

## రాజౌరిలో ఉగ్ర దాడి:4గురు మృతి

జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరి జిల్లాలోని ఒక గ్రామంలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో కనీసం నలుగురు పౌరులు మరణించారు. పలువురు గాయపడ్డారు. ఉగ్రవాదులను గుర్తించి మట్టుబెట్టేందుకు గాలింపు చర్యలు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. ముగ్గురిని ఆసుపత్రికి తరలించేటప్పటికి చనిపోయినట్లు ప్రకటించగా, ఒక వ్యక్తి గాయాలు తరువాత మరణించాడు.

దారుణం

## అమానవీయ నేరం చూసి సిగ్గుతో తలదించుకుంటున్నా: వికె సక్సేరా





న్యూఢిల్లీలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డుప్రమాదంలో ఒక మహిళ మృతిపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేరా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. వివాహ వేడుకలు నిర్వహించే ఒక మహిళ స్కూటీని కారు ఢీకొనడంతో ఆమె మృతి చెందింది. అయినా కారును ఆపకుండా వెళ్లడంతో ఆమె మృతదేహం దాదాపు మూడు కిలోమీటర్లు ఈడ్చుకుపోయింది. ఈ సమాచారం తెలిసిన తరువాత ఎల్‌జీ ట్విటర్లో ఈ అమానవీయ ఘటనకు తన తల కొట్టేసినట్లయిందని, ఆ మహిళ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. కంఝావ్లా-సుల్తాన్‌పురిలో జరిగిన అమానవీయ నేరంచూసి సిగ్గుతో తలదించుకుంటున్నానని గురయ్యానని ఆయన ట్వీట్ చేశారు.

శాంతికోసం

## ఖైదీల విడుదలపై స్పందించాలి: భారత్ పిలుపు

శిక్షణ పూర్తి చేసుకున్న 631 మంది భారతీయ మత్స్యకారులు, ఇద్దరు భారతీయ పౌరులను త్వరగా విడుదల చేసి స్వదేశానికి పంపాలని పాకిస్థాన్‌ను భారత్ కోరింది. 2008 ఒప్పందం ప్రకారం న్యూఢిల్లీ-ఇస్లామాబాద్‌లు ఖైదీల జాబితాలను పరస్పరం మార్చుకున్న తర్వాత పాకిస్థాన్‌తో ఖైదీలకు సంబంధించిన అన్ని మానవతా విషయాలను పరిష్కరించేందుకు భారత్ కట్టుబడి ఉందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రతి సంవత్సరం జనవరి 1, జూలై 1న మార్పిడి జరుగుతుంది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

హిమాలయాల్లోని స్థానిక ప్రజలు బుద్ధుడిని ఆరాధిస్తారని నేను సందర్శనల్లో గుర్తించాను. ఇదే పరిస్థితి మంగోలియా, చైనాల్లో కూడా కనిపిస్తుంది. బౌద్ధమతాన్ని ధ్వంసం చేయాలన్న చైనా ప్రయత్నాలు ఫలించవు. - దలైలామా, బౌద్ధమత గురువు





LISTEN

సెప్టెంబరులో మిషన్ వెలుపల జరిగిన ఆత్మాహుతి బాంబు దాడిలో ఇద్దరు రష్యన్ రాయబార కార్యాలయ సిబ్బంది మరణించారు.

# కాబూల్ ఎయిర్‌ఫీల్డ్ వద్ద పేలుడు

## 40 మందిమృతి, మృతుల సంఖ్య పెరిగే అవకాశం

ఆఫ్ఘనిస్తాన్ రాజధానిలోని సైనిక ఎయిర్‌ఫీల్డ్ ప్రవేశ ద్వారం వద్ద ఆదివారం జరిగిన పేలుడులో పలువురు మరణించారు. లెక్కకు మించి గాయపడినట్లు ఒక అధికారి ఏఎన్ఎస్‌కు తెలిపారు. మృతుల సంఖ్య ఇతమిత్థంగా తెలియరానప్పటకీ 40 మంది మరణించారని అనధికార సమాచారం. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నదని భావిస్తున్నారు. కాబూల్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయం పక్కనే ఉన్న ఫెసిలిటీ గేటు వద్ద పేలుడు సంభవించింది. ఈ పేలుడుకు కారణం స్పష్టంగా తెలియరాలేదని అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి చెప్పారు. పేలుడులో చాలామంది స్వదేశీయులేనని మా స్వదేశీయులు అమరులయ్యారు. చాలామందని గాయపడ్డారని అధికారులు చెబుతున్నారు. ఆదివారం అర్ధరాత్రి తన సోదరుడు, వాయుసేన అధికారి పేలుడులో మరణించినట్లు కాబూల్ నివాసి అబ్దుల్ నూర్ చెప్పారు. అతను మునుపటి ప్రభుత్వంలో కూడా వైమానిక దళ అధికారిగా పనిచేశాడని అబ్దుల్ నూర్ చెప్పారు. పేలుడు సంభవించినప్పుడు అతను, అతని సహచరులు కొందరు మిలిటరీ ఎయిర్‌ఫీల్డ్‌లోకి ప్రవేశించడానికి క్యూలో ఉన్నారని నూర్ చెప్పారు. ఘటన గురించి వివరించేందుకు తాలిబన్ ప్రభుత్వ అధికారులు స్పందించడం లేదు. 2021 ఆగస్టులో తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భద్రతను మెరుగుపరిచినట్లు తాలిబాన్ పేర్కొంది. తరచుగా జరుగుతున్న ఇలాంటి ఘటనలపై ప్రాణనష్టం అంచనాలను తక్కువచేసి అధికారులు చూపుతారు. ఇంతకుముందు కూడా ఇలాంటి పేలుడు ఘటనలు ఆఫ్ఘనిస్థాన్‌లో అనేకం జరిగాయి. గత నెలలో కాబూల్‌లో చైనా వ్యాపారులకు ప్రసిద్ధి చెందిన హెూటల్‌పై ముష్కరులు దాడి చేయడంతో కనీసం ఐదుగురు చైనా జాతీయులు గాయపడ్డారు. ఆ దాడికి తామే కారణమని ఇస్లామిక్ స్టేట్ ప్రకటించింది.

### ఎయిర్‌పోర్టుపై ఇజ్రాయెల్ దాడి: ఇద్దరు మృతి

డమాస్కస్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ క్షిపణులతో దాడి చేయడంతో కనీసం ఇద్దరు సిరియన్ సైనికులు మరణించారు. ఈ దాడులు విమానాశ్రయం లోపల హిజ్బుల్లా ఇరానియన్ అనుకూల గ్రూపుల స్థానాలను దెబ్బతీశాయి. డమాస్కస్ అంతర్జాతీయ విమానాశ్రయం సేవలను నిలిపివేసింది. 2011 నుంచి ఇజ్రాయెల్ తన పొరుగుదేశంపై వందల కొద్దీ వైమానిక దాడులు చేసింది.

### జైలుపై దాడి: 14 మంది మృతి

టెక్సాస్‌కు సరిహద్దులో ఉన్న సియుడాడ్ జుయారెజ్‌లోని జైలుపై సాయుధ వాహనాల్లో వచ్చిన ముష్కరులు చేసిన దాడిలో కనీసం 14 మంది మృతిచెందారు. వారిలో పది మంది గార్డులు, నలుగురు ఖైదీలున్నారు. మరో 13 మంది గాయపడ్డారు. వచ్చీ రావడంతోనే ముష్కరులు గార్డులపై కాల్పులు జరిపారని ఒక అధికారి తెలిపారు. దాదాపు 24 మంది ఖైదీలు తప్పించుకుని పారిపోయారు.



ప్రపంచవ్యాప్తంగా ఆహార కొరత గురించి ఆందోళన చెందుతున్న తరుణంలో నిత్యం తినే బియ్యం, గోధుమల కంటే తృణధాన్యాలు చాలా ఆరోగ్యకరమైనవని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న ఆహార డిమాండ్లకు పరిష్కారం అందించే తృణధాన్యాలను భారతదేశం ప్రోత్సహిస్తోందని జైశంకర్ అన్నారు.

దారుణం

### కొనసాగుతున్న రష్యా దాడులు: ముగ్గురు మృతి

రష్యా దాడుల్లో ముగ్గురు ఉక్రెయిన్ పౌరులు మరణించారు. నూతన సంవత్సరం నాడు కూడా ఉక్రెయిన్‌పై రష్యా భారీ దాడులు నిర్వహించింది. శనివారం అర్ధరాత్రి దాటిన కొద్దిసేపటికే రాజధానిలో వైమానిక దాడి సైరన్లు వినిపించాయి.



చర్చలు

### చర్చలే పరిష్కారం: రష్యా, ఉక్రెయిన్లకు భారత్ సూచన

కొనసాగుతున్న ఉక్రెయిన్ వివాదంపై తీవ్రాతితీవ్ర ఆందోళనను భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ వ్యక్తంచేశారు. భారతదేశం శాంతి వైపు ఉంటుందని, చర్చ, దౌత్యానికి ప్రాధాన్యమిచ్చేలా చర్చావేదిక దగ్గరకు చేర్చాలన్నదే పారంభం నుంచి న్యూఢిల్లీ ప్రయత్నమని చెప్పారు. తన రెండు దేశాల పర్యటనలో భాగంగా సైప్రస్ నుంచి ఇక్కడికి వచ్చిన జైశంకర్, భారతీయ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం



"పవన్ రాజకీయాలను ప్రక్షాళన చేసి ప్రజలకు మంచి చేయాలని ఈ రంగంవైపు వచ్చాడు. అతడిపై ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేస్తున్నారు. వాళ్లతో నేను మాట్లాడాల్సి వచ్చినప్పుడు ఇబ్బందిగా అనిపిస్తుంది"

- చిరంజీవి



**25** రష్యాలో విడుదలైన 'పుష్ప-1' చిత్రం 25 రోజుల్లో 10 మిలియన్ రుబెల్స్ వసూలు చేసింది. అంటే ఇండియన్ కరెన్సీలో రూ.13కోట్లు.



## టాలీవుడ్‌లో నటించాలని ఉందంటున్న మాజీ ప్రపంచ సుందరి

ప్రపంచ సుందరి కిరీటాన్ని దక్కించుకున్న తర్వాత మానుషి చిల్లర్‌కు బాలీవుడ్‌లో వరుస ఆఫర్లు దక్కాయి. తాజాగా తనకు టాలీవుడ్ దర్శకుడితో పనిచేయాలని ఉందని చెప్పింది. తనకు ఇష్టమైన దర్శకుల గురించి మానుషి మాట్లాడుతూ.."నాకు డైరెక్టర్ రాజమౌళి అంటే చాలా ఇష్టం. ఆయన దర్శకత్వం బాగుంటుంది. ఆయన సినిమాలో నటించాలని ఉంది. 'ఆర్ఆర్ఆర్' సినిమా నాకు చాలా నచ్చింది" అని తన మనసులో మాటను మరోసారి బయటపెట్టింది. అయితే రాజమౌళిపై మానుషి చిల్లర్ ప్రశంసలు కురిపించడం ఇదేం తొలిసారి కాదు. సమయం వచ్చినప్పుడల్లా రాజమౌళిపై పొగడ్తల వర్షం కురిపిస్తుంటుంది ఈ సుందరి. తనను ప్రభావితం చేసిన వ్యక్తుల్లో రాజమౌళి ఒకరని ఆయన్ని చూసి ఎంతో స్ఫూర్తిపొందానని గతంలో చెప్పింది.



## ప్రాజెక్ట్ కె వీల్ వీడియో సంచలనం; నైజాం నుండి కోట్లలో ఆఫర్

ప్రభాస్ హీరోగా, నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న పాన్ వరల్డ్ స్థాయిలో తెరకెక్కుతున్న సినిమా 'ప్రాజెక్ట్-కె '. ఇటీవలే రీఇన్వెంటింగ్ ది వీల్ అంటూ ఓ వీడియోను రిలీజ్ చేశారు. ఒక్కటైరు కోసం చిత్రయూనిట్ ఎంత కష్టపడిందో కళ్లకు కట్టినట్లు చూపించారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. ఈ సినిమా కోసం భారీగా ఆఫర్స్ వస్తున్నట్లు తెలుస్తుంది. కాగా కేవలం నైజాంలోనే ఈ సినిమాకు రూ.70 కోట్ల వరకు ఏషియన్ సునీల్ ఆఫర్ చేసినట్లు టాక్. మరి ఇందులో నిజమెంతుందో తెలియాలంటే ఇంకొన్ని రోజులు వేచి చూడాల్సిందే. షూటింగ్ దశలోనే ఈ రేంజ్ ధర పలుకుతుందంటే విశేషం అనే చెప్పాలి.

# క్రీడలు

భారత్, శ్రీలంక మధ్య 2వ టీ20 మ్యాచ్ జనవరి 5న జరగనుంది.



## సీనియర్లు లేకుండానే బరిలోకి టీమ్ఇండియా

టీమ్ఇండియా ఇప్పటి నుంచే టీ20 ప్రపంచకప్ 2024 టోర్నీ కోసం సన్నాహాలను మొదలుపెట్టింది. అందులో భాగంగా శ్రీలంకతో టీ20 సిరీస్‌కు సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ లేకుండానే బరిలోకి దిగుతోంది. హార్దిక్ పాండ్య నాయకత్వంలో యువ క్రికెటర్లకు అధిక ప్రాధాన్యం ఇస్తూ భారత స్క్వాడ్‌ను బీసీసీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. రోడ్డు ప్రమాదానికి గురైన పంత్ ఫామ్‌లో లేకపోవడంతో జట్టులో స్థానం కల్పించలేదు. అయితే ప్రస్తుతం లంకతో సిరీస్‌కు జట్టు కాంబినేషన్ ఆసక్తికరంగా మారనుంది.

**రేపటి మ్యాచ్‌లు**

ఇండియా x శ్రీలంక
(సా.7.00 నుంచి)

# బీసీసీఐ టార్గెట్ వన్డే వరల్డ్ కప్
## 20మంది ఆటగాళ్లతో షార్ట్ లిస్ట్ సిద్ధం

ఈ ఏడాది భారత్‌లో జరగనున్న వన్డే ప్రపంచకప్ కోసం బీసీసీఐ ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించింది. స్వదేశంలో జరిగే ఐసీసీ టోర్నీలో విజేతగా నిలవాలనే లక్ష్యంతో జట్టు ఎంపిక మీద దృష్టి పెట్టింది. ముంబైలోని బీసీసీఐ కార్యాలయంలో జరిగిన భారత జట్టు సమీక్షా సమావేశంలో బీసీసీఐ 20 మంది ఆటగాళ్లను షార్ట్ లిస్ట్ చేసింది. ఈ మెగా టోర్నమెంట్‌కు ముందు వీళ్లను రొటేషన్ పద్ధతిలో ఆడించనుంది. ఈ 20 మంది కాకుండా దేశవాళీ టోర్నీల్లో అద్భుతంగా ఆడిన క్రికెటర్‌ను సెలక్టర్లు వరల్డ్ కప్ జట్టుకి ఎంపిక చేసే అవకాశం కూడా ఉంది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించి ఈ సమావేశానికి బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షా, జట్టు ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ, ఎన్‌సీఏ చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్, తాజా మాజీ చీఫ్ సెలక్టర్ చేతన్ శర్మ హాజరయ్యారు. భారత్‌లో జరగనున్న వన్డే ప్రపంచకప్‌నకు సంబంధించిన రోడ్‌మ్యాప్‌తోపాటు అందుబాటులో ఉన్న ఆటగాళ్లు, పనిభారం నిర్వహణకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో చర్చించినట్లు బీసీసీఐ అధికారిక ప్రకటనలో పేర్కొంది. 2023లో టీమ్ఇండియా 35 వన్డేలు ఆడనుంది. ఆటగాళ్ల వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌పై దృష్టిసారించడంతోపాటు ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను తెలుసుకొనేందుకు నేషనల్ క్రికెట్ అకాడమీ 10 ఐపీఎల్ ఫ్రాంచైజీలతో కలిసి పనిచేయనుంది. ఆటగాళ్లను జాతీయ జట్టుకు ఎంపిక చేయడానికి బీసీసీఐ కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. అవి ఏంటంటే

1. ఎమర్జింగ్ ప్లేయర్స్ జాతీయ జట్టుకు ఎంపిక కావడానికి గణనీయమైన సంఖ్యలో దేశవాళీ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది.
2. ఇక నుంచి యో-యో టెస్ట్, డెక్సా ఎంపిక ప్రమాణాలలో భాగంగా ఉంటాయి.
3. భవిష్యత్‌లో జరగనున్న సిరీస్‌లు, వన్డే ప్రపంచ కప్ సన్నాహాలను దృష్టిలో ఉంచుకుని ఐపీఎల్-15 సీజన్‌లో పాల్గొనాలనుకుంటున్న భారత ఆటగాళ్లను పర్యవేక్షించడానికి ఎన్‌సీఏ ఐపీఎల్ ఫ్రాంచైజీలతో కలిసి పని చేస్తుంది.



చైతన్యరథం

"కుండబద్దలు" యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులైన కాటా సుబ్బారావు మృతి దిగ్భ్రాంతి కలిగించింది. వ్యవస్థలోని లోపాల పట్ల తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వెల్లడించేవారు.

– కింజరాపు అచ్చెన్నాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు



వసంతాల తెలుగుదేశం

# జైలులో తెలుగుదేశం శ్రేణులకు పరామర్శ

మాచర్ల సబ్ జైలులో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలని సోమవారం గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, గురజాల సబ్ జైలుకి వెళ్లి బాధితులను పరామర్శించారు. అనంతరం గురజాల టౌన్‌లోని పంచాయతీ భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించి వైసిపి అరాచకాలు మరింతగా పెరిగి పోయాయని ఆరోపించారు. ఈ ఘటనలో పోలీసులు పక్షపాతంగా వ్యవహరించి వారు ఆరోపించారు. మాచర్ల పట్టణంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' ప్రోగ్రాం నిర్వహిస్తుండగా తెలుగుదేశం పార్టీ నాయకులపై, కార్యకర్తలపై వైసీపీ మూకలు దాడులకు తెగబడ్డ విషయం విదితమే. నియోజకవర్గ ఇన్‌చార్జ్ బ్రహ్మారెడ్డి లక్ష్యంగా దాడులు జరిగాయని అన్నారు.





## మూగబోయిన ప్రజాస్వామిక గొంతుక

సాహస జర్నలిస్ట్, రాజకీయ విశ్లేషకుడు కుండబద్దలు (కాటా) సుబ్బారావు, గుంటూరు ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తుదిశ్వాస విడిచారు. కుండబద్దలు సుబ్బారావు మరణంతో ప్రజాస్వామిక గొంతుక మూగబోయింది. ప్రజల హక్కుల కోసం, నిరంకుశ పాలకులు, ప్రభుత్వ అడ్డంకులు, వత్తిడులకు వెరవక ఎదిరించి నిలిచిన సాహస మీడియా ప్రతినిధిగా కుండబద్దలు సుబ్బారావుకు పేరుంది. "కుండబద్దలు" యూట్యూబ్ చానల్ ద్వారా ప్రజా గొంతుకను వినిపించారు. మెరుగైన సమాజం, ప్రజల సమస్యలను, ప్రజా వ్యతిరేక అంశాలను ప్రభుత్వ దమనకాండను, వైఫల్యాలను తనగళం ద్వారా నిర్భయంగా వినిపించారు. పలు టీవీ ఛానళ్లలో కూడా జనం, సమాజం తరపున వాయిస్ వినిపిస్తూ ప్రభుత్వ అక్రమాలు, అన్యాయాలను ధైర్యంగా నిలదీశారు. అందుకే కుండబద్దలు సుబ్బారావుపై హత్యాయత్నం జరిగితే తప్పించుకున్న సంఘటనలున్నాయి. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ సోమవారం తుది శ్వాస విడవడం పత్రికా రంగానికి తీరనిలోటు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సమాజానికి మేలు చేయాలని తలంపుతో జర్నలిజం వృత్తిని చేపట్టే వారికి ఆయన జీవితం వర్తమాన పాఠకలోకానికి ఒక పాఠ్యాంశం. కుండబద్దలు సుబ్బారావు స్వచ్ఛత, నిరాడంబరతను నేటి జర్నలిస్టులకు ఆదర్శం.

## సంక్షిప్తం

### వాయిదా

అమరావతి రైతుల వ్యాజ్యాలపై హైకోర్టులో విచారణ జరిగింది. కోర్టు ధిక్కరణ వ్యాజ్యాలను ఫిబ్రవరి 28కి వాయిదా వేశారు.వాటిని త్రిసభ్య ధర్మాసనానికి ఇవ్వాలని హై కోర్టు నిర్ణయించింది.

### ధర్నా

హరిరామ జోగయ్యను విడుదల చేయాలని ఏలూరులో తెలుగుదేశం నేతలు ధర్నా చేపట్టడంతో ధర్నాను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది.

### పర్యటన

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు కుప్పం పర్యటన ఖరారైంది. 4,5,6 తేదీల్లో కుప్పంలోని 4 మండలాల్లో పర్యటిస్తారు. కుప్పం టిడిపి శ్రేణులు ఇందుకోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

## శుభాకాంక్షలు

ప్రకాశం జిల్లా గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ ముత్తుమల అశోక్‌రెడ్డి సమక్షంలో అర్ధవీడు పట్టనానికి చెందిన 25 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరాయి. మండల అధ్యక్షులు బండ్లమూడి అంజనేయులు అధ్వర్యంలో వారంతా పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. అశోక్‌రెడ్డి వైసీపీ కార్యకర్తలకు తెలుగుదేశంపార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



LISTEN

గుంటూరులో ఘటనలో మృతి చెందిన సయ్యద్ అతిఫా అంత్యక్రియల్లో పాల్గొన్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని).

వేధింపులు

## పోలీసులే బాధ్యత వహించాలి: కాసాని



గుంటూరు లాంటి దుర్ఘటనలు జరుగకుండా పోలీసు యంత్రాంగం పటిష్టమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని టిడిపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ సూచించారు. ఈ సంఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. వరుసగా ఇటువంటి సంఘటనలు జరగడం విచారకం అని ఆయన అన్నారు.

విచారం

## స్థానిక సంస్థలకు అవమానం: గొల్లపల్లి

వైసీపీ ప్రభుత్వ పనితీరు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను అవమానించే విధంగా ఉందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. సచివాలయ కన్వీనర్ల ను తొలగించాలని సఖినేటిపల్లి మండల రెవెన్యూ అధికారికి సోమవారం వినతిపత్రం అందజేశారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల హక్కులను కాలరాసిందని ఆరోపించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# ప్రజావాణి



గుంటూరు ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. బందోబస్తు ఏర్పాటు చేయడంలో పోలీసులు ఘోరంగా విఫలమయ్యారు. కందుకూరు, గుంటూరు ఘటనలపై అనుమానాలు కలుగుతున్నాయి.
- గద్దె రామ్మోహన్, ఎమ్మెల్యే

## ఏమన్నారంటే



### ఓర్వలేకనే వైసిపి అక్కసు: వంగలపూడి అనిత

గుంటూరులో జనతా వస్త్రాల పంపిణీలో తొక్కిసలాట ఘటన బాధాకరం. ఈ ఘటనలో ముగ్గురు మహిళలు చనిపోవడం దురదృష్టకరం. కందుకూరు, గుంటూరులో జరిగిన ఘటనలను చూస్తే బాధతో పాటు భయం కూడా వేస్తోంది. వరుస ఘటనలు జరిగినా ప్రభుత్వం ఎందుకు సరిగా స్పందించడం లేదో అర్థం కావడంలేదు. ఘటన జరిగిన వెంటనే మంత్రులందరూ చంద్రబాబుపై తీవ్ర విమర్శలు చేయడం దేనికి సంకేతం? ఆయన సభలకు అశేషంగా తరలివస్తున్న జనాన్ని చూసి వైసీపీ నేతలు ఓర్వలేకపోతున్నారు. చంద్రబాబు చేసినట్టుగా చూపించి ఆయన సభలను బ్యాన్ చేయాలని కుట్ర జరుగుతోంది.



### గుంటూరు ఘటనను రాజకీయం చేస్తారా: కూన రవికుమార్

అమ్మపెట్టదు, అడుక్కుతిననివ్వదు అన్నట్టుగా జగన్మోహన్ రెడ్డి కుట్రరాజకీయాలు చేస్తున్నాడని, అ క్రమంలోనే ప్రభుత్వ వైఫల్యంతో జరిగిన గుంటూరు ఘటనను రాజకీయం చేస్తూన్నరని పేదలకు సాయం చేయడానికి ముందుకొచ్చే చేతుల్ని నరికేస్తున్నారు. 'చంద్రబాబు ప్రభుత్వం గతంలో పేదలను సంతోషంగా ఉంచడం కోసం అమలు చేసిన క్రిస్మస్ కానుక, సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా వంటి పథకాలను, కక్షతో జగన్ నిలిపివే యకుంటే, గుంటూరులో ముగ్గురు పేదలు మరణించేవారుకాదు. ప్రజలకు మంచి చేయడం జగన్‌కు ఎలాగు చేతగాదు. ముఖ్యమంత్రిస్థానంలో ఉండి పేదలకు సాయంచేసే వారిని అడ్డుకోవడం న్యాయం కానే కాదు.



### ప్రజస్వామ్యం అపహాస్యం: చింతమనేని ప్రభాకర్

పుట్టినరోజు సందర్భంగా ఏలూరు ప్రభుత్వాసుపత్రి వద్ద టీడీపీ అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని పోలీసులు అడ్డుకోవడం, అసందర్భంగా, అకారణంగా డీఎస్పీ దూషించి, బలవంతంగా వ్యాన్‌లోకి నెట్టి, మాజీ ప్రజాప్రతినిధిని అయిన నన్ను చొక్కాచించడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు 'ఈ ప్రభుత్వ చేతగానితనం, వైసీపీ నేతల అహంకారమే నాకు జరిగిన అవమానానికి కారణం. పాలకులకు ఊడిగంచేసే కొందరు పోలీస్ అధికారుల తీరు, ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ. నా బట్టలు చింపారని వైసీపీవారు ఆనందించవచ్చు, మీరు చింపుతున్నది ప్రజాస్వామ్యం బట్టలని తెలుసుకోండి. నాకు జరిగిన అవమానంపై డీజీపీ సమాధానం చెప్పాలి.



### చంద్రబాబు సభలపై వైసిపి కొత్త కుట్ర: పిల్లి మాణిక్యరావు

చంద్రబాబు సభలకు ప్రజలను వెళ్లకుండా వైసిపి మొదట్లో ప్రయత్నం చేసింది. సభల్లో రౌడీ మూకలతో రాళ్లు వేయించి కట్టడి చేయాలని ఆ పార్టీ గతంలోనూ ప్రయత్నించింది. ఇప్పుడు చంద్రబాబు సభలకు ప్రజలు వేలాదిగా, లక్షలాదిగా తరలిరావడం జీర్ణించుకోలేని జగన్ కంపెనీ సరికొత్త కుట్రలకు తెరలేపింది. జగన్ చేసిన కుట్రలో భాగంగానే చంద్రబాబు కందుకూరు సభలో, గుంటూరు సభలో దుర్ఘటనలు జరిగాయని ప్రజల్లో అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఒకప్పుడు చంద్రబాబు నాయుడు గారి సభలకు పోలీసులను ఏర్పాటు చేయకుండా కుట్ర చేసిన జగన్ ఇప్పుడు కొద్దిమంది పోలీసులను మాత్రమే ఏర్పాటు చేసి వారికి ప్రేక్షక పాత్ర బాధ్యతలను అప్పజెప్పారు.

## సేవా కార్యక్రమంలో విషాదం విచారకరం

### గుంటూరు ఘటనపై టిడిపి అధినేత చంద్రబాబు దిగ్భ్రాంతి



గుంటూరులో ఉయ్యూరు ఫౌండేషన్ చేపట్టిన పేదలకు కానుకల పంపిణీ కార్యక్రమంలో తొక్కిసలాట జరిగి ముగ్గురు చనిపోయిన ఘటనపై టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పేదలకు కానుకలు ఇచ్చేందుకు ఉయ్యూరు ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమంలో తాను పాల్గొన్నానని చంద్రబాబు నాయుడు చెప్పారు. కార్యక్రమం ముగిసి తాను వెళ్లిన అనంతరం జరిగిన ఘటనలో ముగ్గురు చనిపోవడం బాధాకరం అని చంద్రబాబు అన్నారు. పేదలకు ఆ స్వచ్ఛంద సంస్థ చేసే కార్యక్రమాన్ని ప్రోత్సహించాలి అనే ఆలోచనతో తాను కార్యక్రమానికి వెళ్లాను అని చంద్రబాబు అన్నారు. పేదల ఇళ్లలో జరిగిన ఈ ఘటన తనను ఎంతో కలిచివేసిందని. ఘటన దురదృష్టకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు టీడీపీ అధినేత ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు.

## మృతుల కుటుంబాలకు ఉయ్యూరు ఫౌండేషన్ ఆర్థిక సహాయం

### ఒక్కొక్కరికి 20 లక్షల వంతున

నూతన సంవత్సర కానుక పంపిణీ సందర్భంగా గుంటూరులో ఆదివారం రాత్రి అపశృతి చోటుచేసుకుంది. సంఘటనలో మరణించిన వారి కుటుంబాలకు 20 లక్షల రూపాయల వంతున ఉయ్యూరు ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉయ్యూరు శ్రీనివాసరావు 20 లక్షల వంతున ఆర్థిక సహాయం ప్రకటించారు. సంఘటనలో గాయపడిన వారందరికీ తమ సంస్థ అన్నివిధాల అండగా ఉంటుందని ఉయ్యూరు శ్రీనివాస్ తెలిపారు.

**- కోవెలమూడి రవీంద్ర 2లక్షల వంతున సహాయం**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి కోవెలమూడి రవీంద్ర (నాని) మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రెండు లక్షల వంతున ఆర్థిక సహాయం ప్రకటించారు. గాయపడిన వారికి వైద్య ఖర్చులు భరించగలనని తెలిపారు. తక్షణ పరిహారంగా అంతిమ సంస్కారాలు నిమిత్తం కొంత నగదు అందజేశారు.

**- దేగల లక్ష వంతున సహాయం**

గుంటూరు దుర్ఘటనలో మృతుల కుటుంబాలకు టిడిపి గుంటూరు అర్బన్ జిల్లా అధ్యక్షుడు దేగల ప్రభాకర్ ఒక్కొక్కరికి లక్ష రూపాయల వంతున ఆర్థిక సహాయం ప్రకటించారు. క్షతగాత్రులకు 50వేల వంతున సహాయం అందజేయనున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ వైఫల్యమే కారణం: అచ్చెన్నా

గుంటూరు ఘటనకు జగన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యమే కారణమని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. పోలీసుల అనుమతితో ఉయ్యూరు ఫౌండేషన్ 30 వేల మందికి జనతా వస్త్రాలు, సంక్రాంతి కానుకల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని. అంతమంది అక్కడకు చేరుతున్నపుడు, పైగా మాజీ ముఖ్యమంత్రి అతిథిగా వస్తున్నపుడు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం, రద్దీ క్రమబద్ధీకరించడం ప్రభుత్వ బాధ్యత కాదా



అని ఆయన ప్రశ్నించారు? జగన్ పాదయాత్రకు ఆ రోజుల్లో చంద్రబాబు ప్రభుత్వం తగినంత పోలీసు బందోబస్తు చేసిందని. ఇప్పుడు ఆ స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు?

## గుంటూరు ఘటనపై వైసిపి అవాకుచవాకులు

గుంటూరులో సామాజిక స్పృహతో ఉయ్యూరు ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొన్నారని, కార్యక్రమం నుండి వెళ్లిపోయిన తరువాత అపశృతి చోటుచేసుకుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ వివరించారు. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందటం బాధాకరమని, ఇప్పటికే టిడిపి, ఉయ్యూరు ఫౌండేషన్ నిర్వాహకులు ఉయ్యూరు శ్రీనివాస్ బాధిత కుటుంబాలకు అండగా నిలిచారని, మంత్రులు మాజీ మంత్రులు శవ రాజకీయాలు చేస్తూ నోటికి వచ్చినట్టు భావ్యంకాదని ఆయన పేర్కొన్నారు. బీసీల ఎదుగుదలతో చంద్రబాబు అసూయ పడుతున్నారని మంత్రి జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని ఆయన విమర్శించారు. బిసిలు ఎప్పుడూ కుల వృత్తులే చేయాలనేది టిడిపి ఆలోచన అని ఆయన మాట్లాడటం కళ్ళు ఉండీ చూడలేక పోవటమేనని, చేతివృత్తుల బీసీలకు టిడిపి ఎంతగా అండగా నిలిచిందీ టిడిపి ప్రభుత్వ హయాంలోనే అని శ్రీనివాస్ పేర్కొన్నారు.